క్లుప్తంగా

ఈనెల 26న వాటర్‌షెడ్‌యాత్ర

ఏన్కూరు: మండలంలో ఈ నెల 26న వాటర్ షెడ్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మార్చి 26న ఏన్కూరు మండలంలోని రాయమాదారం గ్రామంలో 9.30 గంటలకు, సూర్యాతండలో మధ్యాహ్నం 1.30 గంటలకు యాత్ర ఉంటుందని తెలిపారు.

సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్



ఏన్కూరు: సేవాలాల్ బంజరా సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాణోతు ప్రసాద్ ఎంపికయ్యారు. మండల కేంద్రంలో సేవాలాల్ బంజరా సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, నునావత్ రాంబాబు, భూక్యా హరీష్, ధరావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరశర్మకు దైవజ్ఞ రత్న అవార్డు



అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

మధిర: మధిర పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు భట్ల పెనుమర్తి రాజేశ్వర శర్మ దైవజ్ఞ రత్న అవార్డు అందుకున్నారు. 15 ఏళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వాస్తు సిద్ధాంతిగా, జ్యోతిష్యంపై అందజేస్తున్న సేవలకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఆదివారం విజయవాడలో విశ్వ జ్యోతిష్య విజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యోతిర్మిత్ర ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆయనకు ఈ అవార్డుతో పాటు పండిత పురస్కారాలు, సువర్ణ కంకణాలు అందజేశారు. ఈ సందర్భంగా మధిర ప్రాంతవాసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రుణ లబ్ధిదారుల ఎంపిక

మధిర: ఆన్‌లైన్ లబ్ధిదారుల నిర్వహణ, పర్యవేక్షణ విధానంతో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల నుంచి రుణ లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ బాల త్రిపుర సుందరీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న మధిర రైతువేదికలో దివ్యాంగులకు 1:3 నిష్పత్తిలో రుణం పొందేందుకు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని దివ్యాంగులకు ఈ నెల 27న మున్సిపల్ కార్యాలయంలో ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, ఆన్‌లైన్ అప్లికేషన్ తీసుకొని సకాలంలో హాజరుకావాలని కోరారు.

గెలుపే లక్ష్యం..

తల్లాడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ఆర్‌బీ గార్డెన్స్‌లో ఆదివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, అడపా అనీల్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దీవెల కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్ పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

ఏన్కూరు: బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఫీ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువతను బెట్టింగ్‌యాప్స్ వంటి వ్యసనాల నుండి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. పిల్లల మొబైల్ వినియోగాన్ని గమనించాలన్నారు. అవసరానికి మించి డబ్బులు ఇవ్వొద్దన్నారు.

విద్యార్థికి సైకిల్ వితరణ

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉయ్యాల వెంకటేష్‌కు ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు సహకారంతో మిత్ర ఫౌండేషన్ నిర్వాహకులు తుమ్మల యుగంధర్ వెంకటేష్‌కు సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

డొంకలన్నీ బీటీలాయె..

లింక్ రహదారులకు మహర్దశ

- పొలాలకు బాటలు.. పెరిగిన డిమాండ్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



రోడ్డు వద్ద గ్రామస్తుల హర్షం



బీటీ రోడ్డుగా మారిన డొంకరోడ్డు

ముదిగొండ: మధిర నియోజకవర్గంలో లింక్ బీటీ రహదారులకు మహర్దశ పట్టింది. మధిర ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఎన్నికల నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధిక నిధులు ఒకే దఫాలో మంజూరు చేయించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో లింక్ రోడ్లలో రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు చర్యలు చేపట్టారు. దీంతో నియోజకవర్గంలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకానితో పాటు ముదిగొండ మండలంలోని దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించింది.

రోడ్లకు కోట్లలో నిధులు..

ముదిగొండ మండలంలోని వల్లాపురం – గంధసిరి రూ.4.40 కోట్లు, గంధసిరి –పెద్దమండవ, రూ.7.50 కోట్లు, పెద్దమండవ – వల్లాపురం రూ.4.30 కోట్లు, సువర్ణాపురం – ముత్తారం రూ.1.75 కోట్లు, గోకినేపల్లి–కట్టకూరు రూ. 5.30 కోట్లు, కట్టకూరు–సీతారాంపురం రూ.2.20 కోట్లు, జెడ్పీ రోడ్డు రూ.2.30 కోట్లు, మల్లారం–మల్కాపురం రూ 2.80 కోట్లు, మల్లారం–గంధ్రాయి రూ.2.30 కోట్లు, గంధసిరి–వల్లాపురం రూ.4 కోట్లు, గంధసిరి–అమ్మపేట శ్రీ వెలగొండ వేంకటేశ్వరస్వామి టెంపుల్ రూ.3.25 కోట్లు, గంధసిరి–బాణాపురం రూ.5.45 కోట్లు, పెద్దమండవ–మల్కాపురం రూ.3.40 కోట్లు, అయ్యగారిపల్లి–బాణాపురం తండా రూ.3.50 కోట్లు, కమలాపురం–జిల్లేడుగడ్డ రూ.2.25 కోట్లు, అయ్యగారిపల్లి ఎస్సీ కాలనీ ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంకటాద్రి చెరువు అలుగువరకు రూ.1.60 కోట్లు, కమలాపురం–అంకమ్మ టెంపుల్ నుంచి–అమ్మపేట శ్రీ వెలగొండ వేంకటేశ్వరస్వామి టెంపుల్ వరకు రూ.3 కోట్లు, కమలాపురం ఎస్సీ కాలనీ నుంచి పమ్మి వరకు రూ 2.40కోట్లు, వనం వారి కిష్టాపురం–సువర్ణాపురం క్రాస్ రోడ్డు వరకు రూ.4 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే పనులు పూర్తి కావొచ్చింది. మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ మేరకు ఏ గ్రామం నుంచయినా, వెళ్లాల్సిన గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ బీటీ రోడ్లుగా అభివృద్ధి చేశారు. ఏళ్ల నాటి సమస్య తీరడంతో రైతులకు, ప్రయాణికులకు, మెరుగైన రహదారులు ఏర్పడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పొలాలకు డిమాండ్..



పశువులు, ఎడ్ల బండ్లు వెళ్లలేని రహదారులుఇప్పుడు లారీలు, ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుగా ఉన్నాయి. మారుమూల పల్లెలను గుర్తుంచుకుని దశాబ్దాలుగా ఉన్న సమస్యలను రూపుదిద్దేందుకు అత్యధిక నిధులు మంజూరు చేయించారు. రహదారుల వెంట ఉన్న పొలాలకు మంచి డిమాండ్ వచ్చింది.

– తాటికొండ రమేష్, వల్లాపురం

ఒకే దఫాలో నిధులు



నియోజకవర్గంలో ఐదు మండలాలకు ఒకే దఫాలో భారీగా రూ. 334 కోట్లు మంజూరయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలన్నింటికీ మహర్దశ పట్టింది. రోడ్లు పూర్తి చేయడంతో సమస్యలు తీరనున్నాయి.

– కొమ్మినేని రమేష్ బాబు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, గోకినేపల్లి

రంజాన్ తోఫా అందజేత



కల్లూరు: తోఫా పంపిణీ చేస్తున్న ఉషా సాధిక్ అలీ



కారేపల్లిలో..

కల్లూరు: తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకురాలు ఉషా సాధిక్ అలీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని నిరుపేద ముస్లింలకు రూ.1.50 లక్షల విలువైన నిత్యావసర సరుకులు అందజేసారు. సాధిక్ అలీ సేవా మార్గాన్ని కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తూ ఉషా సాధిక్ అలీ నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దయాల కిషోర్‌దత్, సుజాత, శ్యామల, అన్నపూర్ణ, రచనశ్రీ, రూపశ్రీ, హైసన్, మజ్హార్, నజీర్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: మండలంలోని పేద ముస్లింలకు బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు, జామే మస్జీద్ మాజీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్ రంజాన్ తోఫాను విశ్రాంత ఉపాధ్యాయులు ఎండీ.బాబు పంపిణీ చేశారు. మాజీ వార్డు సభ్యులు ఖలీలుల్లాఖాన్, సోమందుల నాగరాజు, మున్నీరుద్దీన్, అబ్దుల్ నబీ, సద్దాం, ఫిరోజ్, ముస్తాఫా, మోసిన్, హజార్, అబ్దుల్ వాహేబ్, షేక్ ఆసిఫ్, టోహిన్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ఆహ్వాన సంఘాన్ని ప్రకటిస్తున్న నాయకులు

వైరా: వైరాలో ఆడెపు రామారావు నగర్ కామిశెట్టి కల్యాణ మండపంలో ఏప్రిల్ 13న నిర్వహించే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకన్న, జి.రామయ్య అన్నారు. ఆదివారం వైరాలో జిల్లా మహాసభలకు సంబంధించి ఆహ్వానం సంఘం సమావేశం డాక్టర్ కె.మోహనరావు గౌరవ అధ్యక్షతన నిర్వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఊరుకొండ శ్రీనివాస్‌ను ఉపాధ్యక్షుడిగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట్ల రవి, జిల్లా సహాయ కార్యదర్శి దొబ్బల శిరీష, ఎన్.జానకి రామారావు, భాస్కరాచారి, రాంబాబు, తిరపతిరావు, అర్జునరావు, లాల్‌మియా, శ్రీనివాసరావు, శరత్, శ్రీనివాస్, లలిత, నాగేశ్వరరావు, కార్యదర్శులుగా ఆవుల అశోక్, మంగతాయి, గడ్డం లక్ష్మణ్, రామయ్య, కోశాధికారి ఎలదండి బాబు, మరో 100 మందితో ఆహ్వాన కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు సీవై పుల్లయ్య, భద్రయ్య, కుదురుపాక దర్గయ్య, యాకూబ్, లింగారెడ్డి, తిరపయ్య, అశోక్ ఉన్నారు.

పొలాలకు నీరందించాలి

మధిర: కట్లలేరులో నీరు లేక పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ నాయకుడు బుద్ధిమాంద్యంతో మాట్లాడుతున్నాడని, ఎండిపోతున్న పొలాలకు నీళ్లు తెప్పించి ప్రజల కోసం పనిచేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేతికి వచ్చిన వరి నీరు లేక నిండిపోతుంటే రైతుల కోరిక మేరకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో ఆయా పొలాలను సందర్శించామని, పొలాలకు వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇచ్చారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ప్రకటన ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నీరు లేక వరి పొలాలు బీటలు వారాయని, ఎండిపోతున్న పంటలను కాపాడలేని స్థితిలో ఉండి, తమ నాయకుడిని విమర్శిస్తే పదవులు వస్తాయని భ్రమ పడుతున్నాడన్నారు. నాయకులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, వైవి అప్పారావు, గుగులోతు కృష్ణ నాయక్, ఆళ్ల నాగబాబు, వీరంశెట్టి సీతారామయ్య, షేక్ సైదా, చీదరాల రాంబాబు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బోనకల్: గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని కొండల్‌రావు, బోయినపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ముష్టికుంట్లలో గ్రామీణ వైద్యుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మెనిఫెస్టోలో గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సంఘం నాయకులు జేడీ ధనమూర్తి, కొంగర గోపి, బాలు, యంగల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



విందులో పాల్గొన్న సండ్ర, తదితరులు

సత్తుపల్లి: సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్, రాజీవ్ నగర్ మసీదుల్లో ఆదివారం రాత్రి ముస్లీంలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇఫ్తార్ విందు నిర్వహించారు. సదర్‌లు ముజ్జు రహమాన్, అబ్దుల్లా, ఫయాజ్, జిన్నీ, మైబు, బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, ఛాంద్‌పాషా, కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆనందరావు, ప్రకాశరావు, మాధురి మధు, అద్దంకి అనిల్, నరుకుళ్ల శ్రీను, వేణు ఉన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పాము కాటుతో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావును పరామర్శించారు.

పెనుబల్లి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, కరీముల్లా, చిన్నస్వామి, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్, షేక్ భాషా ఉన్నారు.

పెద్దమ్మతల్లి తిరునాళ్లు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెనుబల్లి: మండల పరిధిలోని టేకులపల్లి శ్రీ పెద్దమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాన్ని భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, చిన్నస్వామి, కోటేశ్వరరావు, చీకటి రామారావు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



చింతకాని: ఆరబోసిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న నాయకులు



బోనకల్‌లో..

బోనకల్: సహకార సంఘాలతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు మక్కలను కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మొక్కజొన్న కల్లాలను ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న పంటకు కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,225 మద్దతు ధర ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలేదన్నారు. నాయకులు వీరపునేని అప్పారావు, గంగుల నాగేశ్వరరావు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి అన్నారు. మండలంలోని నాగులవంచ గ్రామంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవటంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. రైతులు బొల్లికొండ యాదయ్య, కందిమళ్ల పుల్లయ్య, వెంకట్, నాగరాజు, నల్లమోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కారేపల్లి: మండల పరిధిలోని మాధారం గ్రామంలో గల ఏజీసీఎం ఏసుక్రీస్తు ప్రార్థన మందిర ప్రాంగణంలో ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన అభయ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. పాస్టర్ ఎం.ఏలియా, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చిన్న పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో ప్రముఖ వైద్యులు సుదానా సిద్ధార్థ, పరకాల రాముగౌడ్, బాలకృష్ణయ్యలు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీంతో మాధారం గ్రామంతో పాటు, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, కాసాని శ్రీనివాసరావు, నర్సయ్య, సత్యపాల్, థామస్, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మధిర: మధిర పట్టణంలోని వైరా రోడ్డులో లో ఓల్టేజ్ సమస్యను నివారించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. స్వర్ణ బార్ అండ్ రెస్టారెంట్ ప్రాంతంలో రానున్న వేసవికాలంలో లో వోల్టేజ్ సమస్య ఏర్పడకుండా ప్రస్తుతం ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సమాంతరంగా నూతన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ చేతుల మీదుగా ప్రారంభించారు. లో వోల్టేజ్ సమస్య దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టౌన్ ఏఈ ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్యామ్ కుమార్, హుస్సేన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న వరలక్ష్మి

ఏన్కూరు: క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఎంపీపీ అరెం వరలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని కాలనీ నాచారంలో కొమరంభీం స్మారకసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు మండలాల క్రికెట్ పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరెం రామయ్య నిర్వహకులు వర్ష లక్ష్మణ్, మొగిలి వెంకటేశ్వర్లు, బొల్లి గోపాలరావు, సుధీర్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

మధిర: నూతన డ్యాన్స్ అకాడమీ సమ్మర్ మెగా డాన్స్ క్యాంపు ప్రారంభోత్సవ పోస్టర్లను ఆదివారం మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రిత్విక్ సాయి ఐపీఎస్ ఆవిష్కరించారు. ప్రముఖ నృత్యకారుడు కల్యాణపు నాగరాజు పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాసాధన నృత్య కళానికేతన్ సమ్మర్ మెగా డాన్స్ క్యాంప్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ కళ్యాణపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'భోజన' కార్మికుల ముందస్తు అరెస్ట్



సత్తుపల్లిరూరల్: పోలీస్‌స్టేషన్‌లో కార్మికులు

సత్తుపల్లిరూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 26న చలో హైదరాబాద్‌కు వెళ్లనున్న మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు ఆదివారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌ను ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ తీవ్రంగా ఖండిచారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖ వారితో ముందస్తుగా అరెస్ట్ చేయించటం అన్యాయమన్నారు. ఏఐటీయూసీ సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగారపు రామారావు, నాయకులు కొత్తపల్లి జరీనా, ధరావత్ శ్రీలక్ష్మి, తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి, గుంటూరు విజయలక్ష్మి, కృష్ణమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఏన్కూరు: మధ్యాహ్న భోజన వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు అన్నారు. మండలంలో అరెస్టు చేసిన వారిలో కమల, నిమ్మకంటి మాధవి, భాయమ్మ, పూర్ణకంటి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేలవాలిన మొక్కజొన్న



ముదిగొండ: నాలుగురోజులుగా రాత్రి వేళ్లలో వీస్తున్న ఈదురుగాలులకు మండలంలో పలుచోట్ల నేలకొరిగింది. ముదిగొండకు చెందిన రైతు కొమ్మూరి రమేష్ ఏడు ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశాడు. మరో నెలరోజుల్లో చేతికందే సమయంలో రాత్రివేళ్లల్లో ఈదురు గాలులకు నేలమట్టం అయ్యింది. దీంతో రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం



వైరా: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

వైరా: దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శనరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పార్టీ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, నాయకులు తాళ్లపల్లి కృష్ణ, సుధాకర్, కుటుంబరావు, శ్రీనివాసరావు, మచ్చా మణి, నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, గుడిమెట్ల రజిత, సుధాకర్, కృష్ణార్జునరావు, సుధాకరరావు, నరసింహారావు, రామారావు, మోహనరావు పాల్గొన్నారు.

మధిర: మండలంలోని దెందుకూరులో సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు శంకర్ రావు, గోపినాథ్, నాగేశ్వరరావు, అంజిబాబు ఉన్నారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని స్టాట్యూసెంటర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణ, యోబు, రామకృష్ణ, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

ఏన్కూరు: సీపీఎం స్థానిక కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బాణోతు బాలాజీ, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, భూక్య లక్ష్మ, జమ్మి అశోక్, ఎట్టి మల్లయ్య ఉన్నారు.

బోనకల్: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, పాపినేని రామనర్సయ్య, శ్రీను, అప్పారావు, అప్పాచారి, నరేష్, ఉన్నారు.

కారేపల్లి: మండలపరిధిలోని గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోతు అజయ్, రాకేష్, వెంకటేష్, దేవా, నరేందర్, ఈసాల జంపన్న, వినోద్ ఉన్నారు

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం గ్రామంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు నివాళులర్పించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు, నాగేశ్వరరావు, గొర్రాజు రాములు, వెంకటేశ్వరరావు, యడ్లపల్లి కాశేశ్వరరావు కల్పనాదత్, వెంకటనారాయణ, తదితరులున్నారు.

ముదిగొండ: భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ముదిగొండలో యువజన సంఘాల ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించి, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు బండారు రవి, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బట్టు రాజు, సతీష్, నాగేశ్వరరావు ఉన్నారు.



మధిర: నివాళులర్పిస్తున్న నాయకులు



సత్తుపల్లిటౌన్: కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 81843
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642